పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కడియం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 2 : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఒక్కో సభ్యుడికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డుదారులకు అనగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నబియ్యం పక్కదారి పట్టకుండా పేదలకు చేరేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, డీసీఎస్‌వో (ఇన్‌చార్జి) ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం హాతీరామ్, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య పాల్గొన్నారు.

పలు మండలాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

జనగామ రూరల్/లింగాలఘనపురం/తరిగొప్పుల : జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్, జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డు ఉన్న పేదలకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తహసీల్దార్ హుస్సేన్, ఇన్‌చార్జి డీసీఎస్‌వో ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీలర్లు ఎల్లయ్య, అబ్బాస్, డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండల కేంద్రంతోపాటు నాగారం, నెల్లుట్లలోని రేషన్‌షాపుల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తోకల శివకుమార్, నీలం మోహన్ పోరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తరిగొప్పుల మండల కేంద్రంలోని రేషన్‌షాపుల్లో సన్న బియ్యాన్ని చేర్యాల మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరాచారి, ఆర్ఐ రవీందర్, రేషన్ డీలర్లు సామెల్, కిష్టయ్య, శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 2 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు బీసీ అభివృద్ధిశాఖ అధికారి బీ రవీందర్ తెలిపారు. బుధవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ రోడ్డు కళ్లెం కమాన్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవం తం చేయాలని రవీందర్ పిలుపునిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S. No. 102 of 2025

Between:-
Mothkupally @ Daupati Ashwini ...Plaintiff
And
To whom so ever it may concern & ors. ...Defendants
To
To whom so ever it may concern

NOTICE

Please take notice that the above named plaintiff filed a suit for declaration of legal heirs against you before the Hon'ble Addl. Junior Civil Judge court at Jangaon. The summons is ordered by the Hon'ble court through publication objections if any person has any objections he has to appear before the Hon'ble Court on 08-07-2025 at 10.30 a.m. in person are through council to answer the suit filing which the case will be decided in your absence in favour of plaintiff.

//BY ORDER OF THE COURT//
Jangaon
Date:02-04-2025
Sd/- **A. PARUSHARAMULU** B.A., LL.B.
Advocate - Jangaon Town & Dist,
Cell: 9441142645

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

బచ్చన్నపేట, ఏప్రిల్ 2 : పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అన్నారు. బుధవారం మండల కేం ద్రంలోని రాష్ట్ర నాయకుడు గుర్రపు బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. జియో ట్యాగింగ్ ద్వారా మగ్గానికి రూ.24 వేల చొప్పున అందిస్తున్నారని తెలిపారు. గతంలో 57 ఏళ్లకే జీవిత బీమా ఉండగా, ప్రస్తుతం దీనిని 90 ఏళ్ల వరకు పొడిగించారని వివరించారు. నాయకులు మచ్చ నరేందర్, మంగళంపల్లి కృష్ణమూర్తి, పాండు, వెంకటేశ్, విటోబా, లక్ష్మణ్, హరికృష్ణ, వెంకటేశ్‌పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

మహిళలకు శుభవార్త

★శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహిందీ 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పేదల కోసం తుదివరకూ పోరాడిన రేణుక

- ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం బాధాకరం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కడవెండిలో రేణుక కుటుంబానికి నేతల పరామర్శ

కడవెండిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, మార్చి 2 : విద్యాధికురాలైన గుమ్మడవెల్లి రేణుక తను నమ్మిన మావోయిస్టు పార్టీలో చేరి పేద ప్రజల బాగు కోసం తుది వరకూ పోరాడి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. మూడు రోజుల క్రింత ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రేణుక మృతి చెందిన నేపథ్యంలో ఆమె మృతదేహాన్ని స్వస్థలమైన మండలంలోని కడవెండికి బుధవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. రేణుక మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే పల్లాతోపాటు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మావోయిస్టు అగ్రనేత ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి స్తూపం వద్ద వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కడవెండికి ప్రత్యేక స్థానముందన్నారు. నాటి దొడ్డి కొమురయ్య నుంచి నేటి గుమ్మడవెల్లి రేణుక వరకు సామాన్య ప్రజల పక్షాన నిలిచి అసువులు బాసినవారేనన్నారు. కడవెండి మట్టివాసనే ఓ ప్రత్యేకం, ఈ ప్రాంతానికి వస్తేనే ఒళ్లు పులకరిస్తుంది. రేణుక లాంటి అనేక మంది ధృవతారలు నేలరాలిన గడ్డ కడవెండి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 35 ఏండ్లు తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరా టం చేసిన రేణుకను ఎన్‌కౌంటర్ రూపంలో అంతమొందించడాన్ని తీవ్రంగా ఖడిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్‌కౌంటర్లు జరగలేదని వారు గుర్తు చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీసీసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గాంధీనాయక్, తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు బస్వ మల్లేశ్, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, చింత రవి, జోగేశ్వర్, కడవెండి గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, నాయకులు సుడిగెల హనుమంతు, రత్నాకర్‌రెడ్డి, ఖా సీం, గిరి, కృష్ణ పాల్గొన్నారు.

రేణుక ఎన్‌కౌంటర్ బూటకం

దేవరుప్పుల, ఏప్రిల్ 2 : దంతెవాడ–బీజాపూర్ సరిహద్దుల్లో మార్చి 31న గుమ్మడవెల్లి రేణుక ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పోలీసులు తెలపడం బూటకమని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. దంతెవాడ–బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో ఇంద్రావతి నది ఒడ్డున మార్చి 31న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ భాను, చైతే, చనిపోయారని పోలీసులు, పరిపాలనాధికారులు విడుదల చేసిన ప్రకటన అవాస్తవమని పేర్కొంది. రేణుక అలియాస్ చైతీ అనారోగ్యంతో బీజాపూర్ జిల్లా భైరాంగర్ బ్లాక్‌లోని బెల్నార్ గ్రామంలోని ఓ ఇంట్లో ఒంటరిగా గత కొద్ది రోజులుగా నివాసముంటున్నదని మావోయిస్టు పార్టీ తెలిపింది. ఈ విషయం తెలిసి మార్చి 31న ఉదయం 4 గంటలకు ఆ ఇంటినరి చుట్టుముట్టి ఆమెను అరెస్ట్ చేశారని వెల్లడించింది. అరెస్ట్ జరిగిన ప్రదేశంలోనే ఛత్తీస్‌గఢ్ పోలీసులు, తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు రెండు మూడు గంటలు విచారించి, ఉదయం 9 గంటలకు ఇంద్రావతి ఒడ్డుకు తీసుకెళ్లి దారుణంగా చంపారని మావోయిస్టు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్ భూటకమని మావోయిస్ట్ దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది

జనగామలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఠాణాలో ఎల్‌హెచ్‌పీఎస్, జీపీఎస్ నాయకులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 2 : రాష్ట్ర మంత్రి వర్గంలో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్), గిరిజన విద్యార్థి సంఘం నాయకులను బుధవారం జనగామ అర్బన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విస్తరించే మంత్రివర్గంలో బంజారకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. లేకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బంజార బిడ్డలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముందస్తు అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా మహిళా విభాగం నాయకురాలు దేవి, జీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొర్ర రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పల్లా నేతృత్వంలో సన్నబియ్యం పంపిణీ

బచ్చన్నపేట,ఏప్రిల్ 2: తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదిగా గురువారం మండలంలో ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాల్వపూర్‌లో గురువారం ఉదయం 10 గంటలకు, బచ్చన్నపేటలో 11 గంటలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణు లు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 2 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ తెలిపారు. మాజీ జడ్పీటీసీ మారపాక రవి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమంపై మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. దీనికి గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సం ఘాల అధ్యక్ష్యులు హాజరుకావాలని వారు కోరారు.

కుక్కల దాడిలో పందెం కోళ్లు మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 2 : మండలంలోని సముద్రాలలో కుక్కల దాడిలో గుండె లక్ష్మణ్‌కు చెందిన పందెం కోళ్లు మృతి చెందాయి. బుధవారం లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం వ్యవసాయ బావి వద్ద పెంచుతున్న పందెం కోళ్లతోపాటు దూడ, రెండు దుడ్డెలు కుక్కల దాడిలో చనిపోగా సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. మంగళవారం రాత్రి కుక్కల దాడిలో ఏడు పందెం కోళ్లు, పంది మృతి చెందేలా ఉన్నాయని, దీంతో సుమారు రూ. 25 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తిలో ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని సీపీఎం ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 2 : హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలాన్ని ఆపాలని, దీనిపై ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థుల, సీపీఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేశ్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. రమేశ్ మాట్లాడుతూ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలం వేయడాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడెపాక యాకయ్య, కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, పోలాసు కిష్టయ్య, రామగోని సతీశ్, దాసరి కొమురయ్య, భూశెట్టి రాంబాబు, గోడిశాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. సోమన్న మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని ఆ ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల సారయ్య, సోమ సత్యం, ఈదూనూరి మదార్, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికేర రాజు, వెంకన్న, పెండ్లి భాస్కర్, తోట రాజు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయించొద్దని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని రమేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గద్ద కుమార్, సీఐటీయూ మండల నాయకులు పురామని శ్రవణ్, సాదం పరమేశ్, కర్రె నాగరాజు, సాదం రాజు, ఉరడి మల్లయ్య, ఉరడి బుచ్చిరాజ్, సాదం రాజు పాల్గొన్నారు.

సీతారాంపురంలో సర్వాయిపాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

పెంబర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

తాటికొండలో నాయకుల నివాళులు

పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

దేవరుప్పుల, మార్చి 2: ఈ ప్రాంతం స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు అలుపెరుగని పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సీతారాంపురంలో బుధవారం సర్వాయిపాపన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాపన్న పోరాటపటిమ చరిత్రలో నిలిచిపోతుందని, ఆయన సాహసం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బస్వ మల్లేశ్, తీగల దయాకర్, బస్వ వెంకన్న, బస్వ సోమయ్య, బస్వ రమేశ్, కిష్టయ్య, దాట్ల యాకన్న, గోవర్ధన్, అంజయ్య, మేకపోతుల నర్సింహ, గర్వందుల మల్లేశ్, బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, ఏల సుందర్, చింత రవి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, దండెబోయిన కుమార్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామ మండలం పెంబర్తిలో సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయం తి, వర్ధంతిని గత బీఆర్ఎస్ పాలనలోనే అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బైరి బాలరాజు గౌడ్, వ్యసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద, నాయకులు అంబాల సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శం : కడియం

జనగామ చౌరస్తా : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి యువ తరానికి ఆదర్శనీయమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, బీసీ అభివృద్ధిశాఖ అధికారి రవీందర్, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంతోపాటు తానేదార్‌పల్లి, తాటికొండ గ్రామాల్లో సర్వాయి పాపన్న విగ్రహాలకు కేజీకేఎస్ నాయకులు పూలమాలలు నివాళులు అర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు, సొసైటీ నుంచి మాచర్ల గణేశ్, ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్, గట్టు రమేశ్ మట్లాడుతూ జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కోరారు. తాటికొండ ఖిలా గుట్టను పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల కార్యదర్శి పులి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు గట్టు ఉప్పలయ్య, గట్టు (బంగ్లా) శ్రీనివాస్, గోపా మండల అధ్యక్షులు గట్టు మనోహర్, ఇల్లందుల శ్రీనివాస్, గట్టు కోటి, ఆకుల ఎల్లయ్య పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మూల వెంకటేశ్వర్లు గౌడ్, పులి గణేశ్, మాదాస్ హరీశ్,, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, దారవత్ సురేశ్, గడ్డం యాకసోమయ్య, మేడారపు సుధాకర్, ఎండీ మదార్ పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి' వార్షిక పరీక్షలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 2 : పదో తరగతి వార్షిక పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6238 మంది హాజరుకావాల్సి ఉండగా, 6234 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో ఎం రమేశ్ తెలిపారు. లుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 99.94 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. జనగామ పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పరీక్ష కేంద్రంతో పాటు ధర్మకంచ జడ్పీహెచ్ఎస్‌ను డీఈవో ఎం రమేశ్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పకడ్బందీగా 144 సెక్షన్‌ను అమలు చేశారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

రఘునాథపల్లి, ఏప్రిల్ 2: యశ్వంతాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నుట్లు మండల కో–ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.ఈ సమావేశానికి మండలంలోని పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 2 : మండలంలోని ఇప్పగూడెంలోని తెట్టకుంట కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఇరిగేష